# జుగల్బంది

## మోదీకి ముందు భారతీయ జనతా పార్టీ

**వినయ్ సీతాపతి**

స్వేచ్ఛానువాదం

జి.వల్లీశ్వర్

ఎమెస్కో

# విషయసూచిక


ముందుమాట : ప్రధానమంత్రిగా అద్వానీ *(1995)* 7

**మొదటి భాగం : గతం (1924-80)**

1. హిందూటంకం (1924–25) 19
2. విభజన ప్రేతాలు (1945–50) 49
3. నెహ్రూ ఛాయలో (1951–67) 76
4. తపస్సు కలిపిన బంధం (1968–73) 106
5. కారాగార వాసం లాభాలు (1974–77) 131
6. అధికారం తెచ్చే విజ్ఞత (1977–80) 153

**రెండవ భాగం : పార్టీ (1980-98)**

7. హిందూ పరివర్తనవాదులు, ఉదారవాద వాజ్‌పేయి (1980–84) 173
8. ఇక 'అద్వానీ బిజెపి' (1985–89) 206
9. మండల్, మందిర్, మార్కెట్ (1990–91) 233
10. బహునాయకత్వం (1992)[1] 257
11. అస్పృశ్యులు (1993–98) 277

**మూడవ భాగం : అద్వానీ - వాజ్‌పేయి :**

**ఎవరిది పైచేయి? (1998-2004)**

12. పాలనలో ప్రయోగం (1998–99) 303
13. సంకీర్ణ ప్రభుత్వ ధర్మం (1999–2004) 325
14. ఓహ్, పాకిస్తాన్ (1999–2004) 340
15. మరోసారి మహాన్‌భారత్ నిర్మాణం (1999–2004) 360
16. నరేంద్రమోదీ ప్రకంపనాలు(1999–2004) 377

**2004, ఆ తరువాత**

వాడిపోతున్న కమలం 412

మేధామథనం 439

# ముందుమాట : ప్రధానమంత్రిగా అద్వానీ (1995)

భారతదేశంలో 1996 నాటి సార్వత్రిక ఎన్నికలు జరగటానికి కొన్ని మాసాల ముందు....

1995 నవంబరు 10.

బొంబాయి మహానగరంలో భారతీయ జనతాపార్టీ జాతీయస్థాయి మహాసభలు (ప్లీనరీ) మొదలయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభల కోసం బొంబాయి నగరంలో సంపన్నులు ఉపయోగించే సువిశాలమైన 'మహాలక్ష్మీ రేస్‌కోర్స్' మైదానంలో తాత్కాలిక నగరం ఒకటి షామియానాలతో తయారైంది.

బొంబాయినగరం మధ్యలో మధ్యతరగతి కుటుంబాలకు ఆటవిడుపు కేంద్రంగా వుండే శివాజీ పార్కులో ఒక ప్రజాప్రదర్శన కూడా ఈ మహాసభల్లో భాగంగా జరుగుతోంది.

ఈ సభలకు లక్షా ఇరవైవేల మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. అండమాన్, నికోబార్ దీవుల నుంచి నౌకల్లో ప్రతినిధులు వచ్చారు.[1] ఈ సభలకి హాజరయ్యే ప్రతినిధుల భద్రత కోసం ఆరువేల మంది పోలీసుల్ని, నాలుగు పోలీసు జాగిలాల బృందాల్ని రాష్ట్ర ప్రభుత్వం నియోగించింది.[2] అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమాసాల క్రితమే బి.జె.పి – శివసేనల సంకీర్ణసారథ్యంలో ఏర్పాటైన ప్రభుత్వం. అంటే, బి.జె.పి కూడా అధికార పార్టీయే. ఆ మూడురోజుల మహాసభలకి అయిన ఖర్చు ఒక బి.జె.పి నాయకుడి అంచనా ప్రకారం – అయిదు కోట్ల రూపాయలు.[3] ఒక్క బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి బ్రోకర్ల వర్గమే కోటిరూపాయలు సమకూర్చింది.[4]

అంతేకాదు.